


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు


సోమవారం 26, మే 2025 పేజీలు: 04


## మినీ ట్యాంక్ బండ్ పనులను.. వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి





నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 25

తొర్రురు పట్టణంలోని పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ పనులను వివరంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూరు పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహదం పడుతుంది. వర్షాకాలంలో వచ్చే వరద నీటిని నిల్వ చేసేందుకు ఈ ట్యాంక్ బ్యాండ్ ముఖ్య భూమిక పోషిస్తుంది' అని అన్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువు పరిసర గ్రామాలకు సాగునీటి వనరులు పెరగనున్నాయని, అంతేగాక, మానవ జీవనానికి అవసరమైన నీటి నిల్వలకూ ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని, వాటి వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులు ఎంతో లాభపడుతున్నారని వారు పేర్కొన్నారు. పనుల నాణ్యతపై, కాంట్రాకటర్లతో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ఆరా తీస్తున్నారు, ప్రజల పన్నుల ద్వారా వచ్చి ఖర్చవుతున్న డబ్బును అప్రయోజకంగా వాడకూడదని, ప్రతి రూపాయి విలువదాయకంగా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు ఆదేశించారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని, ఇంచార్జ్ ఝాన్సిరెడ్డి




2 లో..


నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 25

ఆదివారం తొర్రూరు మండలం లోని మడిపెల్లి గ్రామంలో నిర్వహించిన భారత రాజ్యాంగ శిల్పి,మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





## చైతన్య సారథి రాచాల యుగంధర్‌గౌడ్



2 లో..

# చైతన్య సారథి రాచాల యుగంధర్‌గౌడ్

**-ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు.**

**-ప్రభుత్వంతో సమస్యల పరిష్కారానికి వనపర్తిలో ఈనెల 28న జనభేరి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)





తెలంగాణ రాష్ట్రంలో బీసీ చైతన్య సారధిగా రాచాల యుగంధర్ గౌడ్ తనదైన ముద్ర వేస్తున్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ ని స్థాపించి గత పది ఏళ్ల బిఆర్ఎస్ కాలంలో ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించేందుకు వెనుకంజ వేసిన కాలంలోనే ప్రజల గొంతుకై నిలబడ్డాడు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వనపర్తి జిల్లాలో నిర్బంధాలను, నియంతృత్వ పోకడలను తిప్పికొడుతూ బీసీ జాతిని జాగృతం చేసేందుకు, ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు కులాలకతీతంగా కదం తొక్కిన రాచాల యుగంధర్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ ప్రజల పక్షం వీడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాజకీయాలకు అతీతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకున్నారు. ప్రజా సమస్యలను శాంతియుత, ప్రజాస్వామ్య బద్ధంగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, డీజీపీ, రాష్ట్రస్థాయి అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులను, ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలనే తలంపుతో సరికొత్త విధానంలో ముందుకు సాగుతున్నాడు. ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయబోయే జనభేరి సభతో ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజా ప్రతినిధులను ఒకే తాటి పైకి తీసుకువచ్చి పరిష్కారమయ్యే సమస్యలకు పరిష్కార మార్గం చూపేందుకు బీసీ పొలిటికల్ జేఏసీ ప్రజాపక్షమైన పొలిటికల్ జేఏసీగా అన్ని కులాల సమన్వయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. ప్రతిపక్షంలో ఉంటే ప్రశ్నించడం, అధికారపక్షంలో ఉంటే ప్రజా సమస్యలను గాలికి వదిలేసే నేటి విష సంస్కృతిలో ప్రజల పక్షం ఉంటూ పట్టు వదలని విక్రమార్కుడిలా రాచాల అడుగులు వేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ప్రజల పక్షాన నిలబడి వారి మన్ననలు పొందడంతో పాటుగా పోలీసు యంత్రాంగం నుండి నిరుపేద సామాన్యుల వరకు రాచాల చెంత చేరితే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని విశ్వాసం ప్రబలిన నేపథ్యంలో ఈనెల 28న తలపెట్టే జనభేరిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని,ఇంచార్జ్ ఝాన్సిరెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు
మే 25



ఆదివారం తొర్రూరు మండలం లోని మడిపెల్లి గ్రామంలో నిర్వహించిన భారత రాజ్యాంగ శిల్పి,మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని, సిద్ధాంతాలను మనం స్మరించుకునే సందర్భం ఇదని, ఆయన అణగారిన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించారని, రాజ్యాంగ రూపకర్తగా ఆయన అందించిన విలువల బాటలోనే మనం నడవాలని, అంబేద్కర్ చూపించిన దారిలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన సమానత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఉండేలా చేయడం ద్వారా యువతలో చైతన్యం పెరుగుతుందని, ఆయన ఆశయాలను తెలుసుకునేలా మారుతుందని, ఇది కేవలం ఒక విగ్రహ ఆవిష్కరణ కాదని,ఇది భావజాలానికి, సమానత్వం కోసం జరిగిన పోరాటానికి గౌరవం అర్పించిన ఘనకార్యమని, అంబేద్కర్ ఆశయాలను నేటి యువతలో నాటేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మడిపెల్లి గ్రామానికి గర్వకారణమని,ఆయన జీవితాన్నే ఒక ఉద్యమంగా మలచిన గొప్ప నాయకుడని, నేడు మనం అనుభవిస్తున్న హక్కులు, అవకాశం ఇవన్నీ ఆయన బలమైన చట్టాల ఫలితమని, ప్రభుత్వ పథకాలను అందరికీ సమానంగా అందించాలన్నదే మా లక్ష్యమని, అంబేద్కర్ చూపిన మార్గం అనుసరిస్తేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, మహిళలు, దళితులు, అణగారిన వర్గాలు అన్ని రంగాలలో ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు మార్గదర్శిగా అంబేద్కర్ జీవితం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేసే వారిని కట్టడి చేయండి



**-వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ తమ వారిపైనే కేసులు పెట్టడం సరికాదు.**

**-సోషల్ మీడియా వేదికగా దూషణలు చేసే వారిపై చర్యలు తీసుకోకుంటే ప్రతీకార చర్యలు తప్పవు.**

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు విన్నవించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

అధికార బలంతో సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలకు పాల్పడే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఎస్పీ రావుల గిరిధర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సోషల్ మీడియా వేదికగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ నేత నిరంజన్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు గుప్పిస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుండడంతో అందుకు బదులుగా బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ప్రతిస్పందించాల్సి వస్తుందని తెలిపారు. ఇందులో భాగంగానే శనివారం సోషల్ మీడియా వేదికగా కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో అధికార పార్టీకి చెందిన సోషల్ మీడియా వారియర్స్ అసభ్యకర పోస్టింగులు పెట్టడంతో తమ పార్టీకి చెందిన వారు కూడా అదే రీతిలో స్పందించి పోస్టింగులు పెట్టారని ఎస్పీకి వివరించారు. కాగా పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడిని పెద్దమందడి పోలీసులు అర్ధరాత్రి ఇంటికి వెళ్లి తీవ్రవాది లేక ఉగ్రవాదిలా చిత్రీకరిస్తూ అరెస్టు చేయడం సరికాదన్నారు. తమ పార్టీపై అసభ్యకర పోస్టింగులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో వారి పేర్లు పేర్కొన్నారు. లేనిపక్షంలో తాము కూడా ప్రతీకార దాడులకు దిగడంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే పోలీసులే బాధ్యత వహించాలని ఎస్పీ రావుల గిరిధర్ తో తెగేసి చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, నాయకులు నందిమల్ల అశోక్, విజయ్ కుమార్, గంధం పరంజ్యోతి, మాణిక్యం, రఘుపతి రెడ్డి, వేణు యాదవ్, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీం, ప్రేమ్ నాథ్ రెడ్డి, మాధవరెడ్డి, డేగ మహేశ్వర్ రెడ్డి, జోహేబ్ హుస్సేన్, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, సురేష్, గొల్ల కొండన్న, ఆలీమ్, ప్రశాంత్, వెంకటసాగర్, నాగరాజు పాల్గొన్నారు.

# కార్మికుల ఉద్యోగ భద్రత సంక్షేమం సిఐటియుతోనే సాధ్యం



**ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో ట్రేడ్ యూనియన్ నాయకత్వాన్ని ఆదరించండి.**

**బిఎంఎస్ కెపిఎస్ సంఘాలు కార్మికులకు చేసింది ఏమీ లేదు.**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**

ఫోకస్ న్యూస్ ( సంగారెడ్డి జిల్లా ) మే 25

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో కార్మికుల ఉద్యోగ భద్రత సంక్షేమం యాజమాన్యంపై పోరాడాలంటే కార్మిక చట్టాల పట్ల అవగాహన ఉన్న అపార ట్రేడ్ యూనియన్ అనుభవం ఉన్న చుక్కా రాములు గారి నాయకత్వాన్ని బలపరచాలని కార్మికులను మోసం చేస్తే బిఎంఎస్ కెపిఎస్ సంఘాలు పరిశ్రమలో కార్మికులకు చేసింది ఏమీ లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.

ఈరోజు సదాశివపేట పట్టణం గురు నగర్ కాలనీ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఇంటింట ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా %జ% ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన జరిగే ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో సిఐటియు చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ పరిశ్రమలో కార్మికులకు అనేక రకాల సౌకర్యాలు సాధించి పెట్టడంలో సిఐటియు ముందంజలో ఉంది అన్నారు. 2007 అగ్రిమెంట్లో దసరా కామన్ హాలిడే ,స్వీట్ బాక్స్ ,గ్రేడ్లు చేంజులు మొట్టమొదటిసారిగా వీడియో అమౌంట్ పెంచడం, అనేక అంశాలు చుక్క రాములు గారు సాధించారు . యాజమాన్యంపై నికరంగా నీతిగా నిజాయితీగా పోరాడే ఏకైక సంఘం సిఐటి అని ఆయన అన్నారు పరిశ్రమలో బిఎమ్ఎస్ కెపిఎస్ సంఘాలు కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారికి చేసింది ఏమీ లేదు అన్నారు. ఏ రోజు కూడా ఈ సంఘాలు యజమానియం పై పోరాడిన చరిత్ర లేదు అని అన్నారు. ఎంఆర్ఎఫ్ కార్మికులు ఈ సంఘాల మాటలు నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు . ఎంఆర్ఎఫ్ కార్మికులు అపారమైన ట్రేడ్ యూనియన్ అనుభవం ఉన్న చుక్కా రాములు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మంచి అగ్రిమెంట్ సాధించాలన్న మంచి సౌకర్యాలు రావాలన్నా చుక్క రాముల తోనే సాధ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జయరాజ్ సిఐటి ఎంఆర్ఎఫ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నర్సింలు, కృష్ణమూర్తి, రమేష్ రెడ్డి, శ్రీనివాస్, హాజీ, మనోహర్, రాములు, పరశురాం గౌడ్, లక్ష్మయ్య, వెంకటేశం, నవాబ్, అంజిరెడ్డి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జై భీమ్ జై సమ్మిదాన్

ఫోకస్ న్యూస్ ( సంగారెడ్డి జిల్లా ) మే 25

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 10,11,12, 22,23,24,25, వార్డులలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది విషయం ఏమనగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆయన ఆశయాన్ని పరిరక్షించాలని ఆలోచనతో ఏఐసీసీ ఆదేశాల మేరకు టీజీ ఐఐసి చైర్ పర్సన్ టిపిసిసి సభ్యులు జగ్గారెడ్డి శ్రీ నిర్మల జగ్గారెడ్డి సూచన మేరకు జై భీమ్ జై సమ్మిదాన్ జై బాపు వార్డుల వారిగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇటి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునిపల్లిసత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, శంకర్ గౌడ్, పృథ్వీరాజ్, గుండు రవి, అరుణ్ కుమార్, రాయపాడు రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కోడూరి శరత్చంద్ర, బిట్ల ప్రేమ్ కుమార్ , రాఘవేందర్, జావేద్, రహమత్, హర్షత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



వనపర్తి జిల్లా కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన శ్రీహరి ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటుండడంతో సమాచారం అందుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదివారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల ఆధ్వర్యంలో మానవహారం




తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 25

వక్ఫ్ బోర్డుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసిస్తూ ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రం లోని స్థానిక గాంధీ చౌరస్తాలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ వ్యతిరేకంగా బిల్లును ప్రవేశపెట్టినందుకు ముస్లిం లా బోర్డు ఆదేశాల నుసారం ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మానవ హారాన్ని చెప్పడం జరిగిందని తెలుపుతూ ఈ బిల్లు ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా ఉందని ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ బిల్లుపై పునరాలోచించాలని కోరుతూ వక్ఫ్ బోర్డ్ బిల్లును వెనక్కి తీసుకునే వరకు ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో శాంతియుత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహా మ్మద్ అలీమ్, షేక్ యూసుఫ్, ఖలీల్ పాల్గొన్నారు.




# ఆటో కార్మికుల ఆకలి కేకల సభను జయప్రదం చేయండి



## బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య

నేటి ఫోకస్ న్యూస్,నాచారం:

ఈనెల 27న ఇందిరా పార్కు వద్ద మంద రవికుమార్ ఆధ్వర్యంలో జరిగే ఆటో కార్మికుల ఆకలికేకల సభను జయప్రదం చేయాలని బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మారయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్లను మోసం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనియెడల రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హబీబ్, లింగం గౌడ్, మహేష్, నిరంజన్, సర్పంచ్ వెంకన్న, సాయిలు, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల 20 ఏళ్ల ఆత్మీయ కలయిక


తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 25

ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. తొర్రూరు కేంద్రం లో సాహితి హైస్కూల్ లో చదువుకున్న 2005 -2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం తొర్రూరు లోని స్థానిక సెయింట్ సావియో స్కూల్స్ లో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 15 రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు ఎవరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వివిధ హెూదాల్లో ఉన్నటువంటి వారు తోటి స్నేహితులకు మంచి చెడు అన్నిట్లో ముందంజలో ఉండేలా స్నేహభావాన్ని చాటాలని నిర్ణయించుకున్నారు.

# పచ్చి రొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఏ ఓ స్వామి నాయక్

పెద్ద వంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 25



పచ్చి రొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఏ ఓ స్వామి నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చి రొట్ట జీలుగా విత్తనాలు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై సొసైటీలో అగ్రోస్లోలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 30 కేజీల జీలుగా విత్తనాల సంచి ధర రూ.4.275 ఉండగా 50 శాతం రాయితీతో ప్రభుత్వం రూ.2.137 అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే 40 కేజీల జనుము సంచి ధర రూ.5.020 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.2.510 అందిస్తున్నట్లు చెప్పారు. కావాల్సిన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలతో మండల విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వ అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పచ్చిరొట్ట విత్తనాలు వాడకం ద్వారా భూసారం పెరుగుతుందని రసాయని ఎరువులు అవసరం గణనీయంగా తగ్గుతుందని నేల నీటి నిలువ సామర్థ్యాన్ని పెరిగి ఎక్కువ రోజులు తేమ ఉండి మొక్క ఏపుగా పెరగడంతో పాటు చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది అన్నారు రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వలన చౌడు బారిన పడిన నెలలకు చవుడు నుంచి ఉపశమనం కలిగి మిత్ర పురుగులతో సంరక్షణ కలగడమే కాకుండా పంట దిగుబడి పెరుగుతుందన్నారు. పట్టా పాసుబుక్కు కలిగిన రైతు మాత్రమే రావాలి. చిన్న ,సన్న మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యత కల్పించడం జరిగింది. 30 కేజీల బ్యాగు రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. రేపు అనగా 26.05.2025 రోజు నుండి పంపిణీ చేయడం జరుగుతుంది